## కికెట్ టోర్నమెంట్‌లో అందర్ని అబ్బురపర్చిన ఎమ్మెల్యే బ్యాటింగ్



కావలి, జనవరి 8 ప్రభాతవార్త కావలి పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో జగ నన్న క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 పోటీలు ఆది వారం జరిగాయి. కావలి ఎమ్మెల్యే ఆర్‌పిఆర్ వర్సె స్ ఐయం ఎ డాక్టర్ల టీమ్ మ్యాచ్ ఆసక్తికరంగా జరి గింది. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి మూడు ఓవర్లలో నాలుగు ఫోర్లు కొట్టి అందరిని అబ్బురపరిచారు. క్రీడాకా రుల్ని ఉత్తేజపరుస్తూ అందరిని పలుకరించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయన్నారు. ఈ కార్యక్ర మంలో ఐయంఎ డాక్టర్లు, వైసిపి నేతలు పాల్గొన్నారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జగనన్న ఏది చేసిన ఓ చరిత్రే : ఎమ్మెల్యే



బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో మ్యానిఫెస్టులో చెప్పిన విధంగా పెన్షన్ 3 వేల రూపాయాలు చేస్తారని చెప్పారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. బు చ్చిరెడ్డిపాళెంలోని ఎం.ఎం ఫంక్షన్ హాల్ లో నూతన పెన్షన్లు పంపీణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు పెన్షన్ 3 వేలు చేసే క్రమంలో ప్రస్తుతం 2750 రూపాయాలు చేయడం జరిగిందని ఆయన తెలిపా రు కోవూరు నియోజకవర్గంలో కొత్త పాత పెన్షన్లు మొత్తం కలిపి 42 వేలా 9 వందల 10 మందికి పెన్షన్లు ఇస్తున్నామని ఇందుకుగాను 11 కోట్లా 91లక్షలు ప్రతి నెల ఇస్తున్నాం. బుచ్చికి సంబంధించి 218,అర్బన్ కి సంబంధించి138 మందికి పెన్ష న్లు ఇస్తున్నామని తెలిపారు. తెలుగుదేశం హయాంలో అధికారంలో వున్న సమ యంలో గ్రామసభలకు వెళితే ఎవ్వరైనా చనిపోతేనే పెన్షన్ ఇచ్చేవారం. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమం త్రి అయిన తరువాత లక్షా 75 కోట్లు సంక్షేమప ధ కాలకు ఇచ్చాం. జగనన్న సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో 7 పొదుపు గ్రూప్‌లకు కోటి రూపాయాలు చెక్కులు అందజేశారు.ఈకార్యక్రమంలో పార్టీ పరిశీలకులు దువ్వూరు బాల చంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర సెక్రటరీ రాంమోహన్‌రెడ్డి కార్యక్రమంలో పాల్గొ న్నారు.వవ్వేరు గ్రామానికి చెందిన రాగిచెంచమ్మకు 90 వేలు వైఎస్‌ఆర్ భీమా చెక్కు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో నగర ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, పెన్నాడెల్టా మాజీ ఛైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ,వవ్వేరు బ్యాంకు ఛైర్మన్ సూరా శ్రీనివా సులురెడ్డి, జొన్నవాడ దేవస్దానం ఛైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఎంపిపి మ న్నెపల్లి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు షేక్ అల్లాబక్ష,ఎంపిడిఒ నరసిం హ రావు,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి , సీనియర్‌నాయకులు టం గుటూరు మల్లికార్జు నరెడ్డి,మోర్ల మురళీ, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి ,వైస్ ఛైర్‌పర్స న్ కోటం రెడ్డి లలితారెడ్డి,వైస్ ఛైర్మన్ షేక్ షాహుల్,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం, కంతా అనంతమ్మ,పఠాన్ నస్రీన్, శ్రీదేవి,నాగరాజు, బెల్లం మల్లారెడ్డి,శివకుమార్‌రెడ్డి,అందె ప్రత్యూషా,యానాదిరెడ్డి,రాచూరు సత్యనా రా య ణ,మోర్ల జయంతిరేబాల సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, దయాకర్‌రెడ్డి, నాగసు బ్బారెడ్డి,కృష్ణారెడ్డి,లఘంతోటి మస్తానయ్యకోవూరు మార్కెటింగ్ డైరక్టర్ జొన్నవాడ ప్రసాద్,పెనుబల్లి సర్పంచ్ ఒడా పెంచలయ్య,కో ఆప్షన్ మెంబర్ షేక్ అల్లాబ క్ష,శ్రీకాంత్‌రెడ్డి,కోవూరు మురళీ,తెలనాకుల ఆదెయ్య సచివాలయ సిబ్బం ది,వాలింటర్లు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారుల ఫ్లో చార్ట్‌లో మ్యాజిక్

## - సాఫ్ట్ టెక్నోలో మాయ...!

### - ఒక అధికారికి పోవాల్సిన ఫైలు ..మరొక అధికారికి

### - ప్లానింగ్ సెక్రటరీల నిర్ణయాలతో కుదేలైన టిపి సెక్షన్



**నెల్లూరు కార్పొరేషన్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్‌లోని టౌన్ ప్లానింగ్ విభాగంలో ఇన్‌చార్జ్ ఏసీపీగా ధనుంజయేలు, టీపీవోగా దశయ్య, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లుగా ప్రకాష్‌బాబు, ప్రవీణ్‌కుమార్, మల్లికా ర్జునలు ఒక బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్ సుస్మితలు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. వీరితో పాటు 167 సచివా లయాలకు గాను, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు 134 మంది మాత్రమే కార్పొరేషన్ పని చేస్తున్నారు. కార్పొరేషన్ పరి ధిలో 54 ఎలక్షన్ డివిజన్లు ఉండగా అందులో నెల్లూరు నగర,రూరల్ నియోజకవర్గం పరిధిలోని టిపిఎస్ ప్రకా ష్‌బాబుకు 8 నుంచి 11, 13 నుంచి 16,32 నుంచి 38 వరకు వార్డులు కేటాయించారు.మరొక టీపీఎస్ ప్రవీణ్ కుమార్‌కు 1, 2, 12, 17 నుంచి 31, 40, 41 డివిజ న్‌లపై బాధ్యత ఇచ్చారు. ఇంకొక టీపీఎస్ ధనుంజయే లుకు 39, 42 నుంచి 54 వార్డుల వరకు చూస్తున్నారు. అలాగే టీపీఎస్ మల్లికార్జున్‌కు 3 నుంచి 7 డివిజన్లు కేటాయించారు. కార్పొరేషన్ మొత్తానికి ఒకే ఒక బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్‌గా సుస్మిత ఉంటే ఆమెకు ఎటువంటి వార్డులు కేటాయించ లేదు. నగరపాలక సంస్థలోని నెల్లూరు సిటీ నియోజకవర్గం ఒక టీపీఎస్‌కు కేటాయించిన డివిజ న్‌ల లోని కొన్ని బిల్డింగ్ ప్లాన్‌లకు సంబంధించి టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ఫ్లో చార్ట్‌లో చూస్తే వేరొక టీపీఎస్‌ల ఫ్లో చార్ట్‌లకు వెల్లడం వెనుక ఒక మ్యాజిక్ జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆయనకు కేటాయించిన వార్డులలోనే ఇలా జరగడం వెనుక కూడా సాఫ్ట్ టెక్నోలో పని చేస్తున్న సిబ్బంది మాయాజాలంతో పాటు కొందరు వార్డు ప్లానింగ్ సెక్రటరీల చేతివాటం ప్రదర్శిస్తున్నారని కార్పొరేషన్‌లోని టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో గుసగుసలు గుప్పుమంటున్నట్లు సమాచారం. అయితే కొందరు వార్డు ప్లానింగ్ సెక్రటరీలపై కూడా ఈ విమర్శలు వస్తున్నాయి. కొందరు ప్లానింగ్ సెక్రటరీలు మరొక అడుగు ముందుకేసి ఎల్‌టీపీలను అడగకుండా ప్లాన్ దరఖాస్తు పెట్టుకున్న యజమానుల ఇండ్ల వద్దకు వెళ్లి సమస్యలు సృష్టించి మేము అడ్డంగా రాస్తే మీకు ఎప్పటికీ ప్లాను రాదని బెదిరింపులకు పాల్పడుతూ వీరే మళ్లీ పరిష్కార మార్గాలు చూపేందుకు బేరసారాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే వీరి నిర్ణయాలతో టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారుల పనులు నిలిచిపోవడం తప్పడంలేదు. ఒక టౌన్ ప్లానింగ్ అధికారికి పోవాల్సిన ప్లాను ఫ్లో చార్ట్ మరొక అధికారికి పోతే అడ్మినిస్ట్రేషన్ సమస్యలు కొన్ని వస్తాయని అధికారులు వాపోతున్నారు. ఎల్‌టీపీలకు ఇలాంటి సమస్య వస్తే ఆర్‌టీఎస్‌ను దరఖాస్తు చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. సంబంధిత అధికారులు, అలాగే అధికారుల మాటతో వెంటనే ఎల్‌టీపీల లాగిన్‌లో ఆర్‌టీఎస్‌ను దరఖాస్తు చేస్తున్నారు. అయితే సంబంధిత అధికారులు మాత్రం ఆ ఆర్‌టీఎస్ ఫైల్‌ను డిటిసిపికి పంపకుండా నిర్ల క్ష్యం చేస్తున్నారు. ఇదే ప్రకారం అధికారుల ఫ్లో చార్ట్‌లో జరిగే మార్పులపై చర్యలు తీసుకోకుంటే కొన్ని తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని కచ్చితంగా చెప్ప నవసరం లేదు.

#### ప్లానింగ్ సెక్రటరీల తనిఖీలెక్కడా..?

సచివాలయం వ్యవస్థ వచ్చినప్పటి నుంచి నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో జరిగే నూతన నిర్మాణాలలో నిబం ధనలకు విరుద్ధంగా చేపడుతున్న కమర్షియల్ షాపింగ్స్, రెసిడెన్షియల్‌తో పాటు కమర్షియల్, హాస్పిటల్స్, కళ్యా ణ మండపాలు, అపార్ట్‌మెంట్‌లు, చిన్న చిన్న వీధుల్లో పెద్ద పెద్ద రెసిడెన్షియల్ ప్లాను పేరుతో కమర్షి యల్ బిల్డింగ్ నిర్మాణాలు, అనుమతులు లేని అదనపు ఫ్లోర్ నిర్మాణాలపై డోర్ టు డోర్ తనిఖీలు చేసి ఎక్కడి కక్కడ నిలుపుదల చేసి కార్పొరేషన్‌కు ఆదాయం చేకూర్చి వ్యవస్థకు మంచి పేరు తేవాల్సి ఉంది. నూతన నిర్మా ణాలను గుర్తించి, ప్లాను ప్రకారం జరుగుతున్నాయా లేదా చూడాల్సిన బాధ్యత కూడా వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలపై ఉంది. సచివాలయం వ్యవస్థ వచ్చినప్పటి నుంచి టౌన్ ప్లానింగ్‌లో నూతన ఇంటి నిర్మాణంకు ఎటువంటి దర ఖాస్తు లేకుండా నగర, రూరల్ నియోజకవర్గాల పరిది లోని డివిజన్‌ల వారీగా ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తే అసలు విషయాలు బయటకు వస్తాయి. కార్పొరేషన్ ప రిధిలో 134 మంది ప్లానింగ్ సెక్రటరీలు పూర్తి స్థాయిలో బాధ్యతలు నిర్వహించి ఉంటే ప్లాను లేకుండా డివియేషన్ లేకుండా భవన నిర్మాణాలు చక్కగా జరిగేవని ప్రజలు బహి రంగంగా చెబుతున్నారు. ఇకనైనా ప్రభుత్వ ఆదేశా లు, ఆశయాలను పాటించి సచివాలయ వ్యవ స్థను మరింత పటిష్టంచేసి ఉన్నత లక్ష్యంతో నెల్లూరు నగరాన్ని అభివృద్ధి బాటలో నడవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

#### సమస్యలన్నింటినీ పరిష్కరిస్తాం : కమిషనర్ హరిత



నెల్లూరు కార్పొరేషన్ పరి ధిలో నాదృష్టికి వచ్చిన టౌన్‌ప్లానింగ్ విభాగం లోని సమస్యలన్నిం టినీక్షు ణ్ణంగా పరిశీలించి పరిష్కా రానికి తగు చర్యలు తీసు కోనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా సచి వాలయం వ్యవస్థ ఏర్పాటు చేసిందని, అం దుకు అనుగుణంగా ప్రతి నిత్యం కొన్ని సచివాల యాలను తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఇకపై తామే స్వయంగా అన్ని విషయాలను పరిశీలిస్తామని వివరిం చారు.

## రావూరులో మండలస్థాయి క్రికెట్ పోటీలు

**ఇందుకూరుపేట జనవరి 8 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని రావూరులో మహనంది సుబ్బరా యుడు మెమోరియల్ ఆద్వర్యంలోమండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఎం.నాగప్రతాప్ పి రజనీకుమార్,పి .కృష్ణబాబు తెలిపారు. 13 వ తేది శుక్రవారం నిర్వహించే పోటీలకు 12 వతేది గురువారంలోగా ఎంట్రీలు చేసుకోవాలని అన్నారు. ఎంట్రీ ఫీజు వెయ్యిరూపాయాలుగా నిర్ణయిం చినట్లు తెలిపారు.విజేతలైన వారికిమొదటి బహుమతి 20 వేలా 116 రూపాయాలు,రెండో వ బహుమతి 10వేల 116 రూపాయాలు మూడో బహుమతి 5 వేలా 116 రూపాయాలు నిబంధనలు అనుసరించి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గోనాలని సూచించారు.

## బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యే అవకాశం కోల్పోయారు



**నెల్లూరు జనవరి 8, ప్రభాతవార్త- వైద్యం** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి 10వేల మంది బీసీలు ప్ర జా ప్రతినిధులుగా అయ్యే అవ కాశాన్ని కోల్పోయారని తెలుగు దేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, రూ రల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దు ల్‌అజీజ్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కా ర్యాలయంలో నెల్లూరు పార్లమెంటు బీసీసెల్ అధ్యక్షుడు అధ్యక్షతన అబ్దుల్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెం టు బీసీ విభాగం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలు అణచివేతకు పాల్పడ్డారన్నారు. టీడీపీలో ఆదరణ పథకం ద్వారా వివిధ కులవృత్తులకు చెందిన వారికి 90శాతం సబ్సిడీతో పనిముట్లు అందిచామన్నారు. బీసీ సంక్షేమ, సబ్‌ప్లాన్ నిధులు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాం నుంచే స్కాలర్ షిప్‌లు ఇచ్చేవారని వైసీపీ కొత్తగా ఏమీ ఇవ్వలేదన్నారు. ఏసామాజిక వర్గానికి చెందిన నిధులు వారికే కేటాయించాలని కుల సంక్షేమాల కోసం విడుదల చేసిన నిధులను జనరల్ ఫండ్స్ కింద వాడుకుంటురాని నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లను చంద్రబాబు 33శాతానికి పెంచారని, దానిని జగన్ 23శాతానికి కోత వేశారన్నారు. బీసీల్లో అసంఘటిత కార్మికులు ఎక్కువని వీరు అధిక శాతం ప్రమాదపు అంచుల్లో పనిచేసే వారని వారు మరణిస్తే టీడీపీ హయాంలో చంద్రన్న భీమా ద్వారా ఐదు లక్షలు అందచేసేవారమన్నారు. అ పథకాన్నే రద్దు చేసిన ఘనుడు జగన్ అని మండిపడ్డాడు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హడావిడిగా బీసీ ఫెడరేషన్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఇచ్చినట్లు వారికి జీతాలు ఇచ్చే పదవులు ఇచ్చారే తప్ప ఆయా సామాజికవర్గాలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోలేదన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక అన్ని జబ్బులకు ఒకే మందుల వ్యవహరించబోమని, బీసీ సామాజిక వర్గంలో కులాలవారీగా వారికి ఉన్న సూక్ష్మ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. జగన్ చేసేదంతా కనికట్టేనని మసిపూసి మారేడు కాయ చేసినట్టు వ్యవహరిస్తారని ఆయా సామాజిక వర్గాలను ఏ విధంగా అభివృద్ధి పరచాలనే అన్న బ్లూప్రింట్ వైసీపీ నేతల వద్ద లేదన్నారు. నామినేటెడ్ పదవుల్లో, పనుల్లో వారికి 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి సొంత సామాజిక వర్గానికి చెందిన వారికి పట్టం కట్టారని అజీజ్ ఆరోపించారు. ఈ సమావేశంలో కంభం.విజయరామిరెడ్డి, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, చెంచలబాబుయాదవ్, గంజాం.రాఘవేంద్ర, మాలేపాటి.సుబ్బానాయుడు, బొమ్మి.సురేంద్ర, కొండూరు.పాల్‌శెట్టి, బాలగురుస్వామి, వెంకటసుబ్బరాజు, తాళ్ళూరి.బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన మోటార్ సైకిల్

### - భార్య మృతి.. భర్తకు తీవ్రగాయాలు



కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగించే ఆ కుటుంబంలో రోడ్డు ప్రమాదం తీరని విషాదాన్ని నింపింది. నెల్లూరులో జరుగుతున్న ఓ శుభకార్యానికి మోటార్ సైకిల్‌లో బయలుదేరిన భార్యాభర్తలు ఇరువురు ప్రమాదానికి గురి కావడంతో భార్య తీవ్రగాయాలతో అక్కడిక్కడే మృతిచెందగా.. భర్తకు తీవ్రగాయాలైన సంఘటన ఆదివారం ఉదయం కోవూరులోని జాతీయ రహదారి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో చోటు చేసుకుంది. కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు కథనం మేరకు కొడవలూరు మండలం యల్లాయపాలెం గ్రామానికి చెందిన పప్పు రమేష్, పప్పు వెంకట పద్మజలు వ్యవసాయ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం తమ బంధువుల ఇంట్లో శుభాకార్యం ఉండడంతో ఉదయాన్నే మోటార్ సైకిల్‌లో ఇరువురు నెల్లూరుకు బయలుదేరారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలోకి రాగానే అదుపు తప్పిన మోటార్ సైకిల్ డివైడర్‌ను ఢీకొంది. ఈ సంఘటనలో పద్మజ అక్కడికక్కడే తీవ్రగాయాలతో మృతిచెందగా.. రమేష్‌కు తీవ్రగాయాలవడంతో 108లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతదేహంపై పడి బంధువులు రోధించిన తీరు చూపరులను కలిచివేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# అర్బన్ ఆర్యవైశ్యసంఘం సేవలు స్ఫూర్తిదాయకం



**నెల్లూరు,జవనరి8 ప్రభాతవార్త-విద్య** సమాజ హితం కోసం నెల్లూరుజిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తి_దాయకమని రాజ్యసభ సభ్యులు, వైకాపా జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో ఆదివారం నగరం లోని స్దానిక మైపాడుగేటు కెపిఆర్ కళ్యాణమం డ పంలో నిర్వహించిన ముందస్తు సంక్రాతి సంబ రా లు, పేదలలకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా రాజ్యసభ సభ్యులు వే మిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి తిరుమల తి రుపతి దేవస్దానం పాలకమండలి సభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు పాల్గొని జ్యోతి ప్రజ్వలగావించి సబంరాలను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సంక్రాతి సంబ రాల్లో భాగంగా 600మంది పేద కుటుంబాలకు ని త్యావసరాలను పంపిణీ చేయటం అభినందనీయమ న్నారు. సాయం చేయటంలో ముక్కాల ద్వారకనాద్ కుటుంబానికి రాష్ట్ర_వా ్యప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. ద్వరకానాద్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు రానున్న రోజుల్లో అన్నీ రంగాల్లో రాణించాలని కోరారు. ఆర్యవైశ్యులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చి న్నా తాను ముందుండి సమస్యల పరిష్కారానికి కృ షిచేస్తామని హామీ ఇచ్చారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతు పేదవారి కుటుంబాల్లో పండుగలను సంతోషాలతో నిర్వహించేందుకు ఆర్యవైశ్యులునిత్యా వసరాలు పంపిణీ చేయటం గర్వకారణమన్నారు. ఆర్యవైశ్యమహాసభ అధ్యక్షులు, నుడాచైర్మన్ ముక్కాల ద్వారకానాద్ మాట్లాడుతు పేదలను ఆదుకోవటం ఆర్యవైశ్యుల పెద్దలనుండి తమకు వారసత్వంగా సంక్రమించిన మంచి లక్షణమన్నారు.పేదలను ఆదుకోవటంలో, పేదలను అక్కున చేరుకోవటంలో వేమిరెడ్డి దంపతులకు మించిన వారు జిల్లాలోనే లేరని అభివర్ణించారు. అంతటి మహోన్నత వ్యక్తులు తమ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొనటం శుభపరిణామమన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర వ్హించటంలో తమకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లా దుతు ద్వరకానాద్ ఆద్వర్యంలో 600మంది కుటుం బాలకు నిత్యావసరాలను పంపిణీ చేయటం గర్వంగా ఉందన్నారు అనంతరం నిత్యావసరాల ను పంపినీచేసి పోటీలనునిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్యవైశ్యసంఘం ఆద్వర్యంలో వేమిరెడ్డి దం పతులను ఘజమాలలతో పుష్పగుచ్చాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు పేర్ల సీతారామయ్య, గౌరవాధ్యక్షులు కోటసూర ్యనారాయణ, ప్రధానకార్య దర్శి జ్యోతి ప్రసాద్, కోశాధికారి గాదంశెట్టి కిషోర్, మహిళా విభాగం నాయకురాల్లు గండ్లపల్లి పద్మప్రి య, వాయుగుండ్ల సుప్రియ, చిన్ని పద్మ, వాసవి సేవా అద్యక్షులు సోల్లేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మేడ కామేశ్వరరావు, కోశాధికారి తటపర్తి విశ్వ నాథ ం, యువజన విభాగం నాయకులు హేమంత్, సాదు యశ్వంత్, పాల్గొన్నారు.

# టిడిపి చేపడుతున్న చలో కావలికి పోలీసులు సెక్యూరిటీ కల్పించాలి !



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేది చలో కావలి కార్యక్రమానికి పోలీసులు సెక్యూరిటీ కల్పించాలని టిడిపి నెల్లూరు జిల్లా పార్లమెంటు అధ్యక్షులు, మాజీ మేయర్ అబ్దుల్ అజీజ్ డిమాండ్ చేశారు. కావలి పట్టణ హోల్‌సేల్ క్లాత్ మర్చంట్స్ కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన మీట్‌దిప్రెస్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. చలో కావలి పిలుపుపై కావలి డిఎస్పీ తనకు నోటీసు పంపారని ఇది సరైనది కాదని తెలిపారు. టిడిపి తలపెట్టే కార్యక్రమాలకు పోలీస్ అనుమతి అక్కరలేదన్నారు.మా కార్యక్రమాలకు పోలీసులు సెక్యూరిటీ ఇవ్వాలే తప్ప నోటీసులు ఇస్తే భయపడేది లేదన్నారు.తాము పెళ్లి చేసుకోవాలన్నా, తాళి కట్టాలన్నా పోలీస్ అనుమతి తీసుకోవాలా అంటూ అజీజ్ ఎద్దేవ చేశారు. చలో కావలి కార్యక్రమానికి పోలీస్ అవాంతరాలు సృష్టించవద్దని సెక్యూరిటీ కల్పించి సజావుగా జరిపించాలని ఆయన కోరారు. ఈ నెల 18వ తేది నుంచి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో 'ఇంటింటికి టిడిపి' కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశ ప్రభుత్వం గద్దెనెక్కుతుందని ప్రజల సమస్యల్ని చంద్రబాబు నాయకత్వంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావలి పట్టణంలో చంద్రబాబు నాయుడు రోడ్‌షో కనివినీ ఎరుగుని రీతిలో నాయకుల, కార్యకర్తల సమిష్టి కృషితో కావలి చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతమైందన్నారు. మీడియాతో సహా టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు కృతజ్ఞతలు చెబుతున్నామన్నారు. ఇదే సమిష్టి కృషితో పొరపొచ్చాలకు తావులేకుండా కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం బావుటాను ఎగురవేయాలన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రోడ్‌షోకు కావలిలో 40-50 వేల మంది ప్రజలు తరలివచ్చి చరిత్రలో నిలిచేలా విజయవంతమైందన్నారు. అందుచేత మీడియాకు కృతజ్ఞతలు చెప్పేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాను కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు చేపట్టి సంవత్సరం దాటిందన్నారు. మీడియా పూర్తి స్థాయిలో సహకరించిందన్నారు. చంద్రబాబు రోడ్‌షోను మీడియా బాడా కవర్ చేసిం దన్నారు. ధన్యవాదాలు చెబుతున్నానన్నారు. ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మ తొలగిపోవాలంటే చంద్రబాబునాయుడుని ముఖ్య మంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుం దన్నారు. జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చర మగీతం పాడాలన్నారు. కావలి నియోజకవర్గంలో దగదర్తి మండలం ఉలవపాళ్ల దగ్గర దళిత యువకుడు గోచిపాతల తేజపై అధికార పార్టీ నేత కాళ్ళతో, చేతులతో అతి దారుణంగా దాడులు చేసిన దృశ్యాల్ని అందరం చూశామన్నారు. కావలి నియోజకవర్గంలో నిజాం దొరల పాలనకు స్వస్తి చెప్పాలన్నారు.ఈ అరాచకాలకు కళ్లెం వేయకపోతే ఈ నిజాం దొరలకు కాళ్లు మొక్కాల్సిందేనని అన్నారు. అందుచేత ప్రజలు స్వేచ్ఛగా బ్రతకాలంటే చంద్రబాబు పాలన రావాలన్నారు.ఈ నెల 10వ తేది చలో కావలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లరెడ్డి,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కావలి మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెన్ని రమణయ్య, టిడిపి నేతలు జ్యోతి బాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, ఏగూరి చంద్రశేఖర్, మన్నవ రవిచంద్ర, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, కాకి ప్రసాద్, గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## కోడి పందెం స్థావరంపై పోలీసుల దాడులు

సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని తోకలపూడి గ్రామ సమీపంలో అడవిలో కోడిపందేల స్థావరంపై సైదాపురం ఎస్ఐ ఎం.ఉమాశంకర్ తన సిబ్బందితో ఆదివారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కోడి పందేలు ఆడుతున్న ఆరు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి మూడు కోళ్లు, రూ.3160 నగదును స్వాధీనపరచుకోవడం జరిగిందని ఎస్ఐ ఉమాశంకర్ తెలిపారు. రాబడిన సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించడం జరిగిందని, మండలంలో ఎవరైనా కోడిపందేలు, పేకాటలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది షకీల్, జవహర్‌బాషా, వీరభద్ర తదితరులు ఉన్నారు.

## ఘనంగా కెజిఎఫ్ సినీ హీరో యాష్ జన్మదిన వేడుకలు




**కావలి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త** కెజిఎఫ్ సినీ హీరో యాష్‌గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం కావలి మానస థియేటర్ ఆవరణలో హీరో యాష్ ఫ్యాన్స్ కావలి పట్టణ అధ్యక్షులు యం.యస్.గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి తమ అభిమాన హీరో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యం.యస్.గౌడ్ మాట్లాడుతూ హీరో యాష్ చిన్నతనం నుండి కష్టపడి ఎదిగారని అందరు కలిసి ఆయనకు ఉన్నత భవిష్యత్ ఇవ్వాలన్నారు. చిన్న నటుడిగా ప్రారంభమైన ఆయన జీవితం సౌత్ ఇండియాలోనే ప్రముఖ నటుడుగా కష్టపడి స్థానం సంపాదించుకున్నారని తెలపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు కెజిఎఫ్ సినిమాతో పరిచయమై తెలుగు ప్రజల గుండెల్లో కూడా చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన జీవితం టివి నటుడుగా ప్రారంభమై అంచలంచెలుగా ఎదుగుతూ ఒక స్టార్ హీరో రేంజ్‌కు ఎదిగిన యాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నందమూరి అభి మానులు ద్రోణాదుల వెంకట్రావు, ఉప్పాల శ్రీనివాసులు గౌడ్, ఏరియా వైద్యశాల మాజీ డైరెక్టర్ పాదర్తి నాగరాజు, రాష్ట్ర సంపూర్ణేష్ బాబు అధ్యక్షులు జంపాని వంశీగౌడ్, యాష్ హీరో అభిమానులు పాల్గొన్నారు.

## పిల్లలకు అన్నదానం చేసిన నూతన దంపతులు



**కావలి రూరల్, జనవరి 8 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన నూనె సృజన్‌కుమార్, శిరోమణి నూతన దంపతులు, వారి బావ రమేష్‌లు కావలి సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రంలో నిరాదరణకు గురైన పిల్లలకు ఆదివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఉపాధ్యక్షులు గంధం ప్రసన్నాంజనేయులు, గౌరవ సభ్యులు అజిత్‌బాబులు మాట్లాడుతూ నిరాదారణకు గురైన పిల్లలను సంయుక్త సేవా సంస్థ ద్వారా సంరక్షణకు తీసుకోవడం జరిగిందన్నారు. ఆ పిల్లల ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో రమేష్, వారి చెల్లెలు శిరోమణి, బావ సృజన్‌కుమార్ నూతన వధూవరులు వారి చేతుల మీదుగా అన్నదానం చేయడం సంతోషంగా వుందన్నారు. ప్రతి ఒక్కరు రమేష్‌ని ఆదర్శంగా తీసుకొని సహాయపడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిధర్‌రెడ్డిని సన్మానించిన నిరంజన్‌బాబురెడ్డి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** రాష్ట్ర వైసీపీ సేవాధళ్ అధ్యక్షులుగా నియమితులైన కోటంరెడ్డి గిరిధ ర్‌రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యుడిగా నియమితులైన దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా గిరిధర్‌రెడ్డి కూడా నిరంజన్‌బాబురెడ్డిని శాలువా, బొకేతో సత్కరించారు. కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కె. మల్లికార్జున, మండల సోషల్ మీడియా కన్వీనర్ కె. ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి రూ. 5 వేలు అందించిన నేతలు



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన సీహెచ్ అంజలి అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు ఇనమడుగు బలిజ సంఘం తరపున అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్య క్రమంలో సంఘం నేతలు డి. శ్రీనివాసులు, జి. భార్గవ్ రామ్, దాడి శ్రీనివాసులునాయుడు, వై. సురేష్, కె. గోపాలయ్యలు ఉన్నారు.

## అనారోగ్యంతో ప్రధానోపాధ్యాయుడు మృతి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న వేణుగోపాల్ రావు అనారోగ్యంతో చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతిచెందారు. ఉపాధ్యాయుల సర్వీస్ విషయంలో ఎనలేని సేవలు చేసి మంచి పేరు తెచ్చుకున్న వేణుగోపాల్ ఆకస్మిక మృతి ఉపాధ్యాయుల లోకానికి తీరని లోటేనని మండల విద్యాశాఖ అధికారి రహీమ్ తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

## మాలేపాటిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కొమ్మి



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుని ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యానాయుడు కలిసి రాజకీయ పరిణామాలపై చర్చించారు. కావలి పట్టణంలోని మాలేపాటి నివాసానికి ఆదివారం మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యానాయుడు అనుచరులతో మాలేపాటిని కలిశారు. కావలి నియోజకవర్గంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలపై కొమ్మి చర్చించారు. మాలేపాటి, కొమ్మి ఇద్దరు నేతలు ఎక్కువ సేపు ముచ్చటించుకుంటూ చర్చించారు. కొమ్మితో పాటు విజయ డెయిరీ డైరెక్టర్ తలచీరు సుబ్బరాయుడు, ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు గంటా నరసింహం, దొడ్ల తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్లు నియామకం



**నెల్లూరుటౌన్, జనవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం కొండాయపాళెం గేట్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా నాయకులు మందా పెంచలయ్య మాదిగ అధ్యక్షతన ఈ సమావేశం జరగగా ఈ సమావేశానికి ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జ్ గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్‌గా పందిటి అంబేద్కర్ మాదిగ, కో కన్వీనర్‌గా కోలగట్ల రమేష్ మాదిగలను ఎన్నిక చేశా రు. అలాగే ఎంఎస్‌పీ మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా చల్లా మనీషా, కోకన్వీనర్‌గా మందా సుజాత, ఎంఎస్‌పీ ఉమ్మడి నెల్లూరు జిల్లా మహిళా విభాగం ఇన్‌చార్జ్‌గా గేరా జానకి, మాదిగ మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్‌గా మాచవరం విజయలక్ష్మిలను ఈ సమావేశంలో నియమించడం జరిగిందని పెంచలయ్య మా దిగ, శ్రీనివాస మాదిగ సంయుక్తంగా ప్రకటించారు. మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఒక తాటిపై తీసుకువచ్చి రాజ్యాధికారం సాధించడమే మహాజన సోషలిస్టు పార్టీ ప్రధాన లక్ష్యమన్నారు.

# ప్రవాసాంధ్రుని చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** పుట్టిన గడ్డ మీద అభిమానంతో ఆలయాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిన అమెరికాలో నివాసముంటూ ఉన్న ఊరు మీద మక్కువతో అభివృద్ధి చేస్తున్న మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి చేస్తున్న సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని జమ్మిపాలెం గ్రామస్తులు తెలిపారు. కోవూరు మండలం ఇనమ డుగు పంచాయతీ జమ్మిపాలెం గ్రామంలో ఉన్న మాతా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం చుటూ ప్రహరీ లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఉ న్నాయి. ఈ నేపథ్యంలో గ్రామస్తులు ఈ విషయా న్ని వంశీధర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పందించి 4 లక్షల వ్యయంతో ఆలయం చుట్టూ ప్రహరీ గోడకు శ్రీకారం చుట్టారు. వం శీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామం మీద అభిమానంతో ఈ చిరు కార్యక్రమాన్ని చేస్తున్నామని తెలి పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వంశీధర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బి. శ్రీ నివాసులు నాయుడు, పి. సురేష్‌రెడ్డి, కె. శ్రీనివాసులు, డి. వెంకటేశ్వర్లు, ఎం. రఘురామయ్య, ఎం. శంకర్, ఈ. నాగరాజు, తదితరులు ఉన్నారు.

# దళితులపై దాడులు చేస్తున్న వైసీపీ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



4నెల్లూరుటౌన్, జనవరి 8, ప్రభాతవార్త: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గంలో దళి తులపై దాడులు చేస్తున్న వైసీపీ గూండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ స్టూడెంట్స్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు కూరపాటి గోపాల్ డిమాండ్ చేశారు. నెల్లూరు నగరం కొండయ్యపాళెం గేటు సెంటర్ వద్ద గల అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘాల నేతలు విలేకరుల సమావేశం ఏర్పా టు చేసి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్య క్షులు కూరపాటి గోపాల్ మాట్లాడుతూ గత నెలలో కావలి నియోజకవర్గంలో దళితులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని, కొంతమంది వైసీపీ రౌడీలకు భయపడి దళిత యువకులు ఆత్మహత్యలు కూడా చేసుకుం టున్నారని, వారం క్రితం దళిత యువకుడు హర్ష ఆత్మహత్యకు పాల్పడి చావుబతుకులతో కొట్టుమిట్టాడు తున్నాడని, దానికి కారకులైన వారిపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. దగదర్తి మండలం ఉలవపాడు పెట్రోలు బంకులో పని చేస్తున్న దళిత యువకుడు గోచిపోతల తేజ పెట్రోల్ బంకులో ఆయిల్ అప్పు పట్టలేదని బాడుగులపాడు ఎంపీటీసీ, వైసీపీ నేత మహేష్‌నాయుడు ఆటవి కంగా దాడి చేయడం జరిగిందని, అతనిపై కూడా ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యప్రయత్నం కేసులు నమోదు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ ఘటనలపై జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళతామని ఆయన పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేంతవరకు దళిత సంఘాలు, విద్యార్థి, యువజన, అనుబంధ సంఘాలతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. విద్యార్థి సంఘ నాయకులు జేమ్స్ పాల్, చిరంజీవి, నాని, లక్ష్మణ్, రాకేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పెన్షన్ల తొలగింపు కేవలం అపోహలు మాత్రమే



**బిట్రగుంట, జనవరి 8 ప్రభాతవార్త** రాష్ట్రంలో సామాజిక భద్రతా పెన్షన్ల తొలగింపులు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు అన్ని నిరాదారాలని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం 74వ రోజులో భాగంగా ఆదివారం మండలం లోని జక్కేపల్లిగూడూరు గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులందరికి సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా గుర్తించి అందజేస్తుంటే కేవలం ఆడిట్ కోసం మాత్రమే నోటీసులు జారీ చేస్తున్నారని అంతేతప్ప ఏ ఒక్కరికి అర్హత కల్గిన వారికి పెన్షన్లు రద్దు కావని ఆయన స్పష్టం చేశారు. పెన్షన్లు రద్దు అనేది అవాస్తమని ఆయన ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఎంపిడివోలందరికి ఎవరివి రద్దు చేయవద్దని తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అర్హులందరికీ పథకాలు అందే ప్రక్రియలో భాగంగా కొత్తగా సచివాలయానికి కన్వీనర్లను, గృహ సారథులను నియమించడం జరిగిందని వారంతా గ్రామ వాలంటీర్లను సమన్వయం చేసుకొని మరిన్ని మెరుగైన సేవలం దిస్తామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వంలో ఇప్పటికే గుర్తించబడిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమైనాయన్నారు. ప్రతి సచివాలయ పరిధిలో కేవలం అభివృద్ధికే పది లక్షల రూపాయల నిధులు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ఆయన గ్రామంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశ ఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన వెంట మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఉప్పాల మాచర్ల, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ బండ్ల సురేష్‌గౌడ్, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, పార్టీ సీనియర్ నేతలు టి.పెంచలయ్య, గండూరు శ్రీనివాసులు, ఎంపిడివో ఆర్.గోవిందరావు, సచివాలయ అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# బొగ్గుమాపియా అరెస్టు



ముత్తుకూరు జనవరి 8 ప్రభాతవార్త ముత్తుకూరు మండలం కృష్ణపట్నం స్టేషన్ పరిధిలోని గతంలో 20,20 సంవత్సరంలో శ్రీకామాక్షితాయి లాజిస్టిక్ కంపెనీకి సంబంధించిన బొగ్గును కొంతమంది వ్యక్తులు కలిసి మేలు రకం బొగ్గును బూడిదతో కలిపి మిక్సె చేసి మోసాలకు పాలుపడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి పది . 91 లక్షల రూపాయాలు నగదును మూడు లారీలను, స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి ఆదివారం ముత్తుకూరు పోలీస్‌స్టేషన్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కృష్ణపట్నం పోర్టు నుండి ఇతర పోర్టుల నుండి బోగ్గను రవాణా చేసే సమయంలో కల్తి చేసి వివిధ కంపెనీలను మోసం చేస్తున్న బొగ్గుమాపియాను ముత్తుకూరు సిఐ వేమారెడ్డి నేతృత్వంలో ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఘరానా మోసగాళ్ళను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముత్తుకూరు ఎస్ఐ శివకృష్ణారెడ్డిని, పోర్టు ఎస్ఐ అంజిరెడ్డితోపాటు వారి సిబ్బందని అభినందించారు. వారికి రివార్డులు అందజేశారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం - ఎస్ఐ



వింజమూరు,జనవరి8ప్రభాతవార్త: క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు శరీరదారుఢ్యం, ఆరోగ్యం కలుగుతుందని వింజమూరు ఎస్ఐ జంపాని కుమార్ , సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్‌లు పేర్కొన్నారు. వింజమూరులోని గంగమిట్ట సమీపంలోని క్రీడా మైదానంలో ఎంఎంసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ఎస్ఐ జంపానికుమార్, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎంసిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు క్రీడల స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలన్నారు. క్రీడల వలన శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం చేకూరుతుందన్నారు. తాను చదువుకునే రోజుల్లో క్రీడలకు ఎక్కువ సమయం కేటాయించి చదువులో కూడా ముందంజలో ఉండేవారన్నారు. విద్యార్థులకు క్రీడలు ఎంతో అవసరమని, వారిలో పోటీతత్వం పెరిగి చదువులో ముందంజలో ఉండేందుకు ఉపకరిస్తుందన్నారు . సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ మాట్లాడుతూ ఎంఎంసిఎల్ క్రికెట్ నిర్వాహకులు ఈ ఏడాది క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ ఖర్చును ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని కోరగా ఎమ్మెల్యే ఎంతో సహృదయంతో 35వేల రూపాయలను ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించేందుకు ముందుకు వచ్చారన్నారు. క్రికెట్ క్రీడ దేశ క్రీడ అని సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామాల్లో నేటికీ కులమతాలకు అతీతంగా వివిధరకాల క్రీడలను నిర్వహిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవడం మన సాంప్రదాయమన్నారు. అనంతరం టాస్‌వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్‌సలాం, నిర్వాహకులు ఆలి, నజీర్, ఇమ్రాన్‌ఖాన్, ముస్లింమైనార్టీ సంఘ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు వస్తున్న ఆదరణను అడ్డుకునేందుకే జీవో నెంబర్ 1



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** చంద్రబాబు నాయుడుకు ప్రజలలో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జీవోనెంబర్ 1 తీసుకొనివచ్చారని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి విమర్శించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 15 వవార్డులో బండ్లకొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి నియంతృత్వ పోకడకి కాలం చెల్లిందని విమర్శించారు. చంద్రబాబునాయుడు సభలకు ప్రజలకు విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు. 2024 ఎన్నికలలో ప్రజలు టిడిపికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని చెప్పారు. సంక్షేమం పేరుతో ప్రజల్ని దగా చేస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో లక్షల రేషన్‌కార్డులు తొల గించారని ఆరోపించారు. విద్యుత్ యూనిట్లు సాకు చూపి రేషన్‌కార్డు ఎత్తివేశారు, పెన్షన్లు ఎత్తివేశారు పేద ప్రజల నోళ్ళు కొట్టారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన బియ్యాన్ని కూడా అమ్ముకున్నారని అన్నారు. 1957 కాలంలో బ్రిటీష్ కాలంనాటి జీవోను తీసుకొనివచ్చి జగన్‌మోహన్‌రెడ్డి నియంతలాగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఒకనాక సమయంలో మీడియాను కూడా నియంత్రణ చేయాలని చూస్తే హైకోర్టు మొట్టికాయాలు వేసిందని విమర్శించారు. జీవో నెంబర్ 1 వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డిని సాగనంపేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ వ్యతిరేఖ విదానల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, బండ్ల కొండయ్య, జూగుంట పురుషోత్తమ్, తాళ్ల నరసింహస్వామి, కావలి వెంకటేశ్వర్లు, ఇప ్పగుంట సుధాకర్‌రెడ్డి, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, మైనార్టీనాయకులు ఖాదర్‌భాషా ( చోటు) ,అక్తర్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదాకోసం ఎపిఎస్‌జెఎసి ఆద్వర్యంలో కవాత్తులు



**ఇందుకూరుపేట జనవరి 8 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించే దిశగా ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటి ఆద్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన ఇందుకూరుపేట గ్రామ పంచాయితీ కార్యాలయం నుండి విద్యార్దులు కవాత్తు ప్రారంభించారు. ఇందుకూరుపేట నుండి ప్రారంభం అయిన ఈ కవాత్తు కోవూరు మండల కార్యాలయం సాగింది. ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఎసి నెల్లూరు జిల్లా అధ్యక్షులు బి.నవీన్‌కుమార్ మరియు జనరల్ సెక్రటరీ జోషి మండలాధ్యక్షులు సాయి కోవూరు నియోజకవర్గం అధ్యక్షులు సాయిరాం జెఎసి విద్యార్దులు కలిసి ఉదయం 6.30 గంటలకు కవాత్తు చేపట్టారు. జిల్లా అధ్యక్షులు బి. నవీన్‌కుమార్ విద్యార్దుల ఐక్యత వర్దిల్లాలని నినాదాలు చేస్తు కవాత్తును ముందుకు తీసుకొని వెళ్లారు. ఈ సందర్బంగా నవీన్‌కుమార్ మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా వచ్చే వరకు విద్యార్దులందరు నడుము బిగించాలని రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు చేపట్టి విద్యార్దులను చైతన్య పరచి చైతన్య ర్యాలీలు చేస్తామని తెలిపారు. డిల్లీవరకు వెళ్లి ప్రత్యేక సాధిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్దులు ప్రత్యేక హోదా సాధిస్తాం అంటు నినాదాలు చేస్తు కవాత్తు ముగించారు.

## ఘనంగా రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలు



సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన సైదాపురంలో మాజీ ఎంపీపీ మన్నారపు రవికుమార్ ఆధ్వర్యంలో సైదాపురం వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులు మెండుగా ఉన్న రామ్‌కుమార్‌రెడ్డి భవిష్యత్తులో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, అందుకు ఆ భగవంతుడు మంచి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదాపురం సర్పంచ వెందోటి శారద, ఉపసర్పంచు బొలిగర్ల శివకుమార్, వైసీపీ నాయకులు కోలా రమేష్‌బాబు, మల్లారపు పెంచలయ్య, కుంచం మణి, అమ్మిటి సతీష్, ఏకోలు శ్రీనివాసులు, కుంచం ఈశ్వరయ్య, తాలేపు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కావలిని విజయవంతం చేయాలి



**కోవూరు, జనవరి 8 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలిలో ఈ నెల 10వ తేది జరగబోయే ఛలో కావలి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేసేలా చొరవ తీసుకోవాలని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం. సుధాకర్ తెలిపారు. కోవూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా దళితులపై దాడులు, హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాలో కూడా హింసాకాండకు వైసీపీ నేతలు తెర లేపారన్నారు. ఇటీవల సర్వేపల్లి నియోజకవర్గంలో నారాయణ అనే దళితుడిని చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తే మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజులు ఈ విషయాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లారన్నారు. దీంతో ఎస్సీ కమిషన్ చొరవ తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా కావలిలో కరుణాకర్ అనే దళితుడు ఆత్మహత్య చేసుకుని చనిపోతే తెలుగుదేశం పార్టీ పోరాటం వలన రాష్ట్ర ఎస్సీ కమిషన్ కావలికి వచ్చి ముద్దాయిని శిక్షించాలని ఆదేశించినా కావలి ఎమ్మెల్యే ముద్దాయిలను కాపాడుకోవడం బాధాకరమన్నారు. ఇటీవల హర్ష అనే దళితుడు కావలి ఎమ్మెల్యే వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుని చికిత్స పొందుతున్నాడన్నారు. ఈ నేపథ్యంలో పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న ఓ దళిత విద్యార్థిపై అధికార పార్టీ ఎంపీటీసీ సభ్యులు మారణాయుధాలతో దాడి చేసి దారుణంగా హింసించినా ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు పోలీసులు నామమాత్రపు కేసు పెట్టారన్నారు. ఇటువంటి ఎమ్మెల్యే వెంటనే సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ నెల 10న జరిగే ఛలో కావలి కార్యక్రమంలో పెద్ద ఎత్తున దళితులు మేదావులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, ఎస్సీ సెల్ నేతలు మహేష్, తదితరులు ఉన్నారు.

## గోవు ఆరాధన సకలదేవతల దర్శనం

**కలువాయి జనవరి 8 ప్రభాతవార్త** గోమాత ఆరాధన ముక్కోటి దేవతల దర్శన భాగ్యం వంటిదని కలువాయి హిందుధర్మ పరిరక్షణ సమితి సభ్యులు తెలిపారు. ప్రతి నెల 2 వ ఆదివారం దేవాలయాలు కేంద్రంగా కలువాయిలో గోపూజా కార్య క్రమాంలో భాగంగా ఆదివారం గ్రామ దేవత శ్రీకలువాయమ్మ తల్లి దేవస్ధానం నందు ఆలయ కమిటి ఆద్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గోమాతకు విశేష అలంకరణ నిర్వహించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సభ్యులు గోమాత విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో సభ్యులు చల్లా విశ్వనాద్‌రెడ్డి, ప్రసన్నకుమార్, ఎస్ కృష్ణయ్య, మహేష్, హజరత్, పవన్‌కుమార్, ఆలయ నిర్వాహకులు పునగాని కలువాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టేదే రంగవల్లులు



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** మన సంస్కృతి, సంప్రదాయాలకు రంగవల్లులు అద్దంపడతాయని కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి తెలిపారు. కావలి పట్టణ 23వ వార్డులో వైసిపి నేత, వార్డు ఇన్‌చార్జ్, మాజీ కౌన్సిలర్ కనపర్తి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. సంక్రాంతి పండుగకు ముగ్గులకు అవినాభావ సంబంధం వుందన్నారు. సంక్రాంతిని మన పెద్ద పండుగగా భావిస్తామన్నారు. మహిళలు ఉదయాన్నే లేచి ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెడతారన్నారు. మహిళలు పోటీలు పడతారన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు ప్రతి చోట నిర్వహించడం ఓ ఆనవాయితీగా మారిందన్నారు. ఈ ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కల్పిస్తాయన్నారు. నిర్వాహకులను ఆమె అభినందించారు. వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమా ర్‌రెడ్డి, పొనుగోటి అనూరాధ, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, మహిళలు పాల్గొన్నారు.

## "యువశక్తి" విజయవంతాన్ని కాంక్షిస్తూ "జనసేన" భారీ ర్యాలీ



**నెల్లూరు, జనవరి8 ప్రభాతవార్త–విద్య** జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో 12వ తేదీ నిర్వహించతలపెట్టిన యువశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలకి ఆకాంక్షిస్తూ జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్ధానిక బోసుబొమ్మ సెంటర్ నుండి భారీ మెటార్ సైకిళ్ల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గనుకుల మాట్లాడుతు రాష్ట్రాన్ని అన్యాయంగా విభజించి ఆంధ్రా ప్రజలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. ప్రత్యేకహోదా ఇస్తామన్న పెద్దలు , ప్రత్యేక హోదాను సాధిస్ధామన్న ప్రస్తుత వైకాపా నాయకులు ఏం చేస్తున్నారో అర్ధంకావటంలేదన్నారు. 25మంది ఎంపీలను ఇస్తే కేంద్ర మెడలు వంచి ప్రత్యేకహోదా సాదాస్తామని ప్రగలా ్భలు పలికిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రస్తుతం గెలిచి అధికారంలోకి వచ్చాక ఆఊసే ఎత్తడంలేదన్ని ఏద్దేవా చేశారు. వైకాపా అధికారంలోని వచ్చి మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ప్రజల స్ధిగతులు ఏమాత్రం అభివృద్ధి చెంద`కపోగా రాష్ట్రాభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా యువశక్తి ఉన్నా వారిని విని యోగించుకోవటంలో, వారికి ఉద్యోగాలుకల్పించటంలో ప్రభుత్వం గోరంగా విఫలం చెందిదన్నారు. నిత్యా వసరాల ధరలు పెరిగి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అవగాహనలేని అర్ధరహితమైన పాలన చేపడుతూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. యువతను మెసగించిన ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకు , రాష్ట్రంలోని యువశక్తిని ఏకం చేసేందుకు ఈనెల 12న శ్రీకాకుళంలో తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన యువశక్తి కార్యక్రమాన్నికి జిల్లాలోని యువకులు కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. అనంతరం స్ధానికబోసుబొమ్మ సెంటర్‌లో యువశక్తి వాల్‌పోస్టర్‌ను విడుదల చేవారు. శాంతియుతంగా ర్యాలీ చేయ్యాలనుకున్న తమను పోలీసులు ఉద్దేశ్య పూర్తంగా అడ్డుకోవటం ప్రజాస్వామినే మాయని మచ్చఅని పేర్కొన్నారు. నిరంకుశంగా ప్రజా ఉద్యమాలను అనచివేయ్యాలనుకున్న అనేక రాజకీయపార్టీలు నేడు కాలగర్భంలో కలిసిపోయాయని, వైకాపాకు కూడా అదే గతి పట్టనుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్‌గౌడ్, కంధర్, హేమంత్ యాదవ్, వర్షన్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యత నివ్వాలి



**కలువాయి జనవరి 8 ప్రభాతవార్త** భారతదేశం లోసంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యతను ఇచ్చి అందరు ఆదరించాలని వెంకటగిరి నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్‌నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం స్ధానిక బివిఎన్ఆర్ జడ్పి హైస్కూల్ నందు పెద్ద ఎత్తున ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ రంగవల్లులలో 60 మందికి పైగా మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు. గెలుపొందిన సిహెచ్ ప్రత్యూషా, కె వరలక్ష్మీ, పి .అఖిలా, రమణమ్మలకు బహుమతులు అందజేశారు. అదే విధంగా ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ప్రోత్సహక బహుమతులు అందించారు .సాంప్రదాయాలను పదికాలాల పాటు నిలుపుటకొరకే కాకుండా భావితరాలకు అందించుటయే ముఖ్యఉద్దేశమని సంక్రాంతి సంబరాలలో భాగంగా ఈ మొగ్గుల పోటీలను మహిళలను ప్రోత్సహిస్తు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కిసాన్ మోర్చ ట్రెజరరీ తిరుపతి పార్లమెంట్ ఎస్‌సిసెల్ కార్యవర్గ సభ్యులు పగిడి పెంచలప్రసాద్, మండల ప్రధానకార్యదర్శి జి.మల్లికార్జున, మండల ఎస్‌సి మోర్చ అధ్యక్షులు పగడి కన్నా, మండల వైస్ ప్రెసిడెంట్ చౌదరి, శివాజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సద్దా జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరతతో రైతులు విలవిలా



**విడవలూరు జనవరి 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన విడవలూరులో టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆర్‌బికెలలో యూరియా కొరతమీద విలేకరల సమావేశం నిర్వహించారు. మాతూరి శ్రీనివాసులు మాట్లాడుతు మండలంలో 24 వేల ఎకరాలు వరి సాగు చేస్తుండగా 72000 యూరియా కట్టలు అవసరం అవుతాయని చెప్పారు. కనీసం ఎకరాకి ఒక్కకట్ట కూడా రైతులకు అందుబాటులో లేవని, ఈ విషయాన్ని సంబంధిత వ్యవసాయాధికారి వెంకటకృష్ణయ్య,కు ప్రత్యేకంగా కలిసి తెలియజేయడం జరిగిందని అన్నారు. ఈ ప్రభుత్వం గడ మూడు సంవత్సరాలలో రైతు సమస్యలైన గిట్టుబాటు ధరలు, వ్యవసాయానికి కావాల్సిన సాగునీరు ఎంత మేరకు అవసరం, ఎంత మేర యూరియా అవసరమో ముందస్తు ప్రణాళికలు లేవన్నారు. ఈ మండలంలో సొసైటీ ప్రెసిడెంట్‌గా 9 సంవత్సరాలు నేను ఉన్న సమయంలో ఇలాంటి సమస్యలు లేవని చెప్పారు. వరినాట్లు మొదలు అయినప్పటి నుండి 22 లోడ్లు 8 వేల కట్టలు తెప్పించానని, వారం పదిరోజులు యూరియా కోసం తిప్పించుకోలేదని అన్నారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. దీనికి కారణం ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణచైతన్య, సత్యంరెడ్డి, చెముకుల శ్రీనివాసులు, తెలుగుదేశం కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## బాలాజిరావుపేటలో ఇంటింటికి భగవద్గీత



**కలువాయి జనవరి 8 ప్రభాతవార్త** కలువాయి హిందూధర్మ పరిరక్షణ సమితి ఆద్వర్యంలో ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని మండలంలోని బాలాజిరావు పేటలో ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రామాలయం నుండి ఈకార్య క్రమాన్ని ప్రారంభించి భగవద్గీత విశిష్టతను ప్రతి కుటుంబానికి సమితి సభ్యులు తెలియజేశారు. గ్రామంలోని షుమారు 220 కుటుంబాల వారికి భగవద్గీత గ్రంధాలను అందించారు. మానవుని సమస్యలన్నింటికి భగవద్గీత పరిష్కార మార్గాలు చూపిస్తుందని ప్రతి వ్యక్తి గీతా జ్ఞానం ఉండాల్సిన అవసరం ఉందని సభ్యులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్య క్రమాన్ని నిర్వహి స్తున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో సభ్యులు మల్లికార్జున, ప్రసన్నకుమార్, జి.వి రమణయ్య, శ్రీనివాసులు, శివకుమార్, విశ్వనాద్‌రెడ్డి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ చంద్రగిరి రోశయ్య 14 వ వర్దంతి



**బుచ్చి జనవరి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని జొన్నవాడ ఆర్చి సెంటర్‌లో కా మ్రేడ్ రోశయ్య స్థూపం వద్ద ఆయన 14 వ వర్దంతిని సిపిఎం నాయకులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా జిల్లా కార్మిక వ్యవసాయ కార్మిక సంఘం అద్యక్షులు కామ్రేడ్ జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతు కా మ్రేడ్ చంద్రగిరి రోశయ్య నిరంతరం అలుపెరగని పోరాటయోధుడని కొనియాడారు. సుమారు 5 వందల కుటుంబాలకు కాలువ పోరంబోకు స్దలాలలో నివాసాలు ఏర్పాటు చేశారు. సిఐటియు నాయకులు చల్లకొలుసు మల్లికార్జున మాట్లాడుతు కా మ్రేడ్ జక్కా వెంకయ్య శాసనసభ్యులుగా ఉన్న సమయంలో, కూరగాయల మార్కెట్, ముస్లీం మైనార్టీలకు షాది మంజిల్, నిరి ్మంచేందుకు కృషి చేసారని అన్నారు. ఆయన తుదిశ్వాస విడిచేవరకు ప్రజలకోసం పోరాడారని కొనియాడారు. ఈకార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పోతంశెట్టి శ్రీనివాసులు, అవాంచిత నాయకులు షేక్ జానీభాషా, డివైఎస్ఐ నాయకులు దత్తశ్రీకోటయ్య, నాయకులు ఒంటేరు ప్రభాకర్, దుర్గా ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల నడ్డి విరుస్తున్న వైసీపీ ప్రభుత్వం



**సైదాపురం, జనవరి 8, ప్రభాతవార్త:** ఒక్క చాన్స్ అంటూ ప్రజలను నమ్మించి అధికారం లో కి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చార్జీలు, పన్నులు, ధరల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తుందని మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ధ్వజమెత్తారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తుమ్మలతలుపూరు గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు పెమ్మసాని దిలీప్‌కుమార్ చౌదరి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పరసా రత్నంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగతూ ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో పేద ప్రజలు బతకడమే కష్టతరంగా మారిందని, ఈ ప్రభుత్వం ఇష్టానుసారంగా ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత వైసీపీ మూడున్నరేళ్ల పరిపాలనలో ఎక్కడా ఒక ఇటుకరాయి వేసిన పాపాన పోలేదని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రానున్న ఎన్నికల్లో నారా చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాలని ఆయన ప్రజలను కోరారు. ముఖ్యంగా పల్లెల్లో రోడ్లు, పారిశుధ్యం అధ్వానంగా ఉన్నా పాలకులకు పట్టడంలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కె.వి.కె.ప్రసాద్, రాపూరు టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి, డక్కిలి టీడీపీ మండల అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి, వెంకటగిరి రూరల్ టీడీపీ మండల అధ్యక్షుడు చంద్రమౌళిరెడ్డి, రాయిసత్యం, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యంరాజు, కె.పి. రాజు, దశయ్యనాయుడు, జనార్ధన్‌రాజు, పద్దాల కిరణ్‌కుమార్ యాదవ్, అశోక్, విజయకుమార్, కృష్ణమ నాయుడు, బోయినరమేష్, శ్రీనివాసులునాయుడు, సి.హెచ్.బాబు, రమణయ్యానాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారాలు చేస్తే సహించం !



**కావలి, జనవరి 8 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై టిడిపి నేతలు, టిడిపి ముసుగులో వున్న అఖిలపక్ష పార్టీల నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వైసిపి నేతలు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి పట్టణ జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం వైసిపి నేతలు కుందుర్తి శ్రీనివాసులు, పందిటి కామరాజు, కుందుర్తి కామయ్య, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, ఏగూరి చినపుల్లయ్య, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొని మాట్లాడారు. చంద్రబాబునాయుడుపై విమర్శలు గుప్పించారు. కావలి నియోజకవర్గంలోని దళిత యువకుడు పైడి హర్ష ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటనలో కావలి ఎమ్మెల్యే, తదితర నాయకులపై కేసులు నమోదు చేయాలని టిడిపి నేతలు, అఖిలపక్ష పార్టీల నేతలు డిమాండ్ చేయడం దారుణమన్నారు. ఇలాంటి పోకడలకు దిగజారితే మీరు తప్పించుకోలేరని హెచ్చరికలు చేశారు. వైసిపి దళిత నేతలు ఎవరూ ఎవరి సంక నాకే అవసరం లేదన్నారు. దళిత బిడ్డలను బలితీసుకుంటున్నది టిడిపి నేతలేనని తెలిపారు. గోచిపాతల తేజ దాడి ఘటనలో మహేష్ నాయుడుని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యేతో సహా తామంతా కోరడం జరిగిందన్నారు. పని గట్టుకొని మా ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు.

వార్త
రిపోర్టర్స్ కావలెను
తెలుగు దిన పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దిన పత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు నగరంలో... సంతపేట, దర్గామిట్ట, బారకాసు, కలక్టరేట్, నెల్లూరు రూరల్, నెల్లూరు క్రైమ్ విలేకర్లు కావలెను.
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
వార్త కార్యాలయం, ఎ.కె.నగర్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు.
ఫోన్: 7675867756, 9347112031